1984 దీపావళి కథలపోటీలో రు.650/- బహుమతిపొందిన

# ఒంటెద్దు

నూకరాజు నట్టింట నులక మంచం వేసుకుని పడుకున్నాడు. పడుకుని పది నిముషాలు కూడా కాలేదు. మరలా అయ్యగారి దగ్గర నుండి పిలుపొచ్చింది.

"మావ! నిన్ను అయ్యగారు అరిజెంటుగా రమ్మన్నారంట!" భుజం పట్టి కుదిపిన తరువాత, అతి భారంగా కళ్ళు తెరిచి చిరాగ్గా మొహం పెట్టిన మొగుడితో అంది. మాలక్ష్మి.

ఇప్పుడే కదే వచ్చాను! మళ్ళా ఈ పిలుపేటి? లేచి కూర్చుంటూ అన్నాడు నూకరాజు


"నాకేటి తెలుసు? ఆ పాలి కాపు పోచయ్య వచ్చి చెప్పి పోనాడు" అంటూ మంచం ప్రక్కనే చాపమీద అడ్డ దిడ్డంగా పడుకున్న ఇద్దరు పిల్లల్ని సమంగా పడుకోబెట్టి, వాళ్ళ ప్రక్కనే పడుకుంది

నూకరాజు ఎదురు బొంగుల కిటికీలో నుండి బయటకు చూసాడు బయట చీకటిగా ఉంది టైమెంతయిందో ఖచ్చితంగా తెలియదు గాని, తను వచ్చింది అరగంట క్రితమే గనుక ఎనిమిదయి ఉంటుందని మాత్రం అనుకున్నాడు 'ఈయాలప్పుడు ఎందుకు కబురు పెట్టారబ్బా!' అని మరలా అనుకున్నాడు

నూకరాజుకి మూడు రోజుల నుండి సమంగా నిద్ర లేదు అయ్యగారి కూతురి పెళ్ళి సందర్భంగా తనకు ఒక్క క్షణం కూడా రెస్టు లేకుండా చేసేసారు పగలంతా అమ్మ లక్కలు టిప్పు టాపుగా తయారయి, చిన్న చిన్న కుంకుమ భరిణిలు పట్టుకుని కారెక్కి కూర్చుని, ఇంటింటికీ తిప్పమనేవారు చీకటి కాస్తా పడగానే పెళ్ళికి కావలసిన సామానులు పట్నం పోయి, కారులో వేసుకుని రమ్మనేవారు ఆ తరువాత పెళ్ళికి వచ్చే చుట్టాలను తీసుకొని రాడానికి రైల్వే స్టేషన్‌కి పొమ్మనేవారు ఆ వచ్చే చుట్టాలు పట్నాల్లో ఏం తిని బ్రతికేస్తున్నారో గాని, కారులో సీటుకి ఇద్దరు కన్నా ఎక్కువ పట్టేవారు కారు తెల్లవార్లు ట్రిప్పు లేసినా ఓ ముగ్గురో, నలుగురో మిగిలిపోయేవారు ఇక పై రోజా తన ప్రాణం తోడేసారు పెళ్ళి కొడుకు తండ్రికి ముక్కు పొడుం కావాలంటే తనే కారేసుకుని వెళ్ళాలి పెళ్ళి కొడుకు మేనత్తకి వాసన్నూని కావాలన్నా పెళ్ళి కొడుకు ఫ్రెండ్స్‌కి ఫిల్టర్ సిగిరెట్టులు కావాలన్నా, తనే కారేసుకు వెళ్ళాలి కావలసినవన్నీ ఒకేసారి చెప్పేవారు కారు

ఇంత రెస్టు లేకుండా పని చేసి, ఓ అరగంట క్రితం కొంప చేరి పడుకుంటే అప్పుడే మరలా పిలుపు! ఛీ! ఛీ! మనిషిగా పుట్టి ఈ డ్రైవర్ ఉద్యోగం చేసే కన్నా, పసువుగా పుట్టి ఏ నాటు బండినైనా లాగే ఎద్దునైనా బాగున్ను కనీసం దానికి రాత్రి పూటైనా రెస్టు దొరుకుతుంది' అని అనుకున్నాడు అనుకుని అసహనంగా లేచి నిలుచున్నాడు నూకరాజు గూట్లో బీడి కట్ట, అగ్గి పెట్టె తీసి ఫాంటు జేబులో కుక్కుకుని బయలుదేరాడు ఎక్కువగా కోపం వచ్చేటప్పుడు కనీసం వాటినైనా తగల బెట్టొచ్చుని!.

* * *



కథ



అయ్యగారు చెప్పింది వినగానే ఆముదం తాగబోయే వాడి ముఖంలా పెట్టాడు నూకరాజు మరోమాట వినే సరికి ఆముదం తాగి వాంతి చేసుకోబోయే వాడిలా ఇబ్బంది పడ్డాడు. ఆఖరిమాట విని, వాంతి కాకుండా కాస్త మిఠాయి మింగినట్టు స్థిమిత పడ్డారు

నువ్వు అర్జెంటుగా కారేసుకుని వెళ్ళి అమ్మాయిని, అల్లుడుగారినీ తీసుకు రావాలి!..." ఇది మొదటి మాట

నీకు కాస్త ఇబ్బందిగా ఉన్నా తప్పదు. ఇప్పుడు మనకు మరో డ్రైవర్ దొరకడు... ఒక ప్రళయ వర్షం వచ్చేస్తుందని పంతులుగారు దెబ్బలాడుతున్నారు నువ్వు వెళ్ళాల్సిందే..." ఇది మరో మాట.

"ఇప్పుడు నువ్వు బయలుదేరి ఓ రెండు గంటల్లో అక్కడికి చేరిపోతావు. అక్కడ ఉదయం ఐదు గంటల వరకూ రెస్టు తీసుకుని ఆ తరువాత వాళ్ళని తీసుకు రావాలి.... ఉదయం ఐదున్నరకి, ఆరుకీ మధ్య వాళ్ళని కారెక్కించి తీసుకు రావాలని పంతులుగారు చెప్పారు. కనుక నువ్వు బయలు దేరు ఇది ఆఖరి మాట!

కారేసుకుని ఇక తప్పదన్నట్టు బయలు దేరాడు నూకరాజు ఓ పావుగంట మట్టి రోడ్డు మీద ఏ అడ్డూ లేకుండా నడిచినా తరువాత హైవే రోడ్డు ఎక్కింది కారు నల్లని తారు రోడ్డు మీద హెడ్ లైట్ల కాంతిలో చిక్కని చీకటిని చీల్చుకుంటూ వెళుతున్న కారు, నూకరాజులాగే, కునుకుతుంది తూలుతూ వెళుతోంది చల్లని గాలి నూకరాజుతో పాటూ కారుకీ తగులుతుంది మరి

తలకి స్నానం చేసి, గంజన్నం తిన్నాడేమో! ఈ చల్ల గాలికి, కారు కుదుపులకీ కళ్ళు మూతలు పడిపోతున్నాయి నూకరాజుకి! ఎదురుగా సినిమాల్లో, చూపించే రాక్షసుల్లా ఉన్న లారీలు దూకుడుగా వస్తుంటే అవి చేసే రొద జోలపాట మధ్యలో క్రైమ్ పిక్చర్ మ్యూజిక్ వాయించినట్టు ఉలిక్కిపడి బ్రేక్ వేసి కారును రోడ్డు ప్రక్కగా ఆపేస్తున్నాడు

నూకరాజుకి అప్పుడప్పుడు భయం కూడా వేస్తుంది ఎక్కడైనా కారు ఏక్సిడెంటయిపోతుందేమోనని! అందుకే కారును మరీ నెమ్మదిగా పోనిస్తున్నాడు

ఓ పల్లెటూరు రాగానే అక్కడున్న ఓ పాక హొటల్లో డబుల్ స్ట్రాంగ్ టీ త్రాగి బయలుదేరి ఎలాగోలా తను అనుకున్న టైముకన్నా ఓ అరగంట ఆలశ్యమయినా అయ్యగారి వియ్యంకుడింటికి చేరుకున్నాడు చేరుకుని అక్కడి దృశ్యాన్ని చూసి అదిరి పోయాడు నూకరాజు

అక్కడ పెళ్ళి కొడుకూ, పెళ్ళి కూతురూ ఒకరి నొకరు ప్రేమగా చూసుకోకుండా తన కారు వైపే కోపంగా చూస్తున్నారు వాళ్ళ చుట్టూ ఉన్న పేరంటాళ్ళు కూడా అంతే కోపంగా చూస్తున్నారు యుద్ధానికి రడీగా ఉన్న రాజా రాణీ దగ్గర ఆడ సైనికుల్లా!

కారు వచ్చిన శబ్దం విని కాబోలు ఇంట్లోంచి చర్రున వచ్చిన అయ్యగారి వియ్యంకుడు, కయ్యానికి



దిగాడు నూకరాజుతో!

"మీ అయ్యగారికి బుర్రా బుద్ధీ ఉందా లేదా?

"ఏమో నాకు తెలీదండి! చాలా వినయంగా సమాధాన మిచ్చాడు నూకరాజు

"నీకు తెలిసే ఉంటుంది కానీ తెలీదని బుకాయిస్తున్నావ్!, అంటూ ఒంటి కాలు మీద లేచి తూలి పడబోయి తమాయించుకున్నాడు, అయ్యగారి వియ్యంకుడు

బుకాయింపులో ఎకారింపులో నాకేం తెలుసు అయ్యగారు మా అయ్యగారు కారు తీసుకుని మీ దగ్గరికి ఎల్లమన్నారు వచ్చాను

"అదే అడుగుతున్నాను, ఇంత ఆలశ్యంగానా మీ అయ్యగారు కారు పంపడం అని ఆ అడగడంలో పెళ్ళి కొడుకు తండ్రినన్న దర్పం ఉంది

నూకరాజు ఒక్క క్షణం ఆశ్చర్యపోయాడు తిరుగు ప్రయాణం ఉదయం కదండి! అన్నాడు

ఈసారి ఆశ్చర్యపోవడం అయ్యగారి వియ్యంకుడి వంతయింది

"ఎవరు చెప్పారు?

"మా అయ్యగారి పంతులు గారంటండి

మీ అయ్యగారి పంతులుకి పంచాంగం చూడ్డం సరిగ్గా రాదు కాబోలు మరో పావు గంటపోతే వర్షమొచ్చి పడిపోతుందని, తొందరగా దంపతుల్ని ఊరు దాటించండని మా పంతులుగారు గోల పెట్టి, ఇప్పుడే ఆ పెరట్లో నిద్ర పోయారు "

తిరుగు ప్రయాణం ఇప్పుడే ఓ పావు గంట తరువాతనేసరికి నెత్తి మీద పిడుగు పడినట్లయింది నూకరాజుకి

నూకరాజు పరిస్థితిని ఎవరూ పట్టించుకోకుండా, దంపతు లిద్దర్ని కారెక్కించి కూర్చోబెట్టేసారు కారు చుట్టూ చేరిన అమ్మ లక్కలు, ఆ మొగుడూ

## దారి చూపే దీపం

మతం మనిషికి
దారి చూపే దీపం
ఎవరి దీపాన్ని వారు
రక్షించుకుంటే
జగానికంతా దీపావళే
కానీ
అహంతో అధికార మదంతో
ఒకరి దీపాన్ని మరొకరు
ఆర్పబూనితే తుదకు
మిగిలేది
అమావాస్య చీకటే!

—ఇసుకపల్లి సుజాత

పెళ్ళాలమీద జోకు లేసుకుని విరగబడి నవ్వుకుంటున్నారు

నూకరాజుకి ఏడుపొచ్చింది, కొత్త దం॥తు లేమయిపోతారో అని వాళ్ళేమయి పోయినా తనకు ఏక్సిడెంటయితే తన పెళ్ళాం పిల్లల మాటేమిటి?' అని కంగారు కూడా పడిపోయాడు తన కంగారు, తన ఏడుపూ చెప్పుకోవాలని నోరు విప్పే లోపుగా, అయ్యగారి వియ్యంకుడే నోరు విప్పాడు విప్పి కసురుకున్నాడు

'అలా గుడ్లప్పగించి చూస్తూ ఉండిపోయావేమిరా! అవతల వర్షం వచ్చేస్తుంటేనూ! వెళ్ళి కారెక్కు

మరి తప్పలేదు నూకరాజుకి, నోరు విప్పితె ఈసారి రెండు కాళ్ళమీద లేచి మీద పడి కరుస్తాడేమోనని భయమేసి, కారెక్కి తన సీట్లో కూర్చుని, స్టీరింగుకి దండం పెట్టుకున్నాడు, గాలిలో దీపం పెట్టినట్టు

* * *


కారు రోడ్డుమీద తాగుబోతోడి నడక నడుస్తుంది పెళ్ళి కొడుక్కి అనుమానం వచ్చింది, డ్రైవర్ తాగున్నాడేమోనని

"ఓయ్ డ్రైవర్ ఇదేం కారు నడపడమయ్యా? " అని గట్టిగా అరిచినట్టు అడిగాడు

టక్కున బ్రేకేసి, తల వెనక్కి తిప్పాడు నూకరాజు తన ఇబ్బందినంతా రెండు మాటల్లో చెప్పేసి, అయ్యా, పెళ్ళి కొడుగ్గారూ! ఇటువంటి పరిస్థితుల్లో నేను కారు నడిపానంటే చాలా ప్రమాదం " అన్నాడు

ఆ విషయం అక్కడే చెప్పొచ్చుకదా?' చిరాకు పడింది, పెళ్ళి కూతురు

"తల్లీ! మీ మావగారు నన్ను మాట్లాడనిస్తే



# దీపావళి

రక్తాక్షి
దీపావళి
నరకాసురులు
ఎక్కువైనారు
అంతా సురలే
కనిపిస్తున్నారు
త్రాగనివారు అరుదు
అందరికీ అది ఒక బిరుదు (గొప్ప)
సాయంత్రం బారు
తప్పనిసరి అలవాటు బీరు
జీతం చాలడం లేదు 'చీర్'
ఎందుకో ఈ గ్రహపాటు
అయినా మానలేడు తస్సదియ్య
'జీవితం' తగ్గిపోతున్నది 'అన్నా'
పరవాలేదని చేస్తున్నారు సురాపానం
చాలా పెద్ద పొరబాటు
మార్చాను దీపావళికి నాపెన్ను పాళీ
(ఈసారి టపాకాయలు
భాస్కరరావు కొట్లో తీస్తే
ప్రేలడం లేదు
ప్రేలింది రామారావు
దుకాణంలో ఆటంబాంబు (కేవలం
మందుగుండు)
ప్రజాస్వామ్య దుకాణం ఆయనదేనని
అక్కడే కొనమన్నాడు జాణ సంచా
ఇలా తగాదాలతో
వర్గాలు, మార్గాలకు అడ్డుగోడలు
అడుగు ముందుకు సాగడం లేదు
ప్రగతి గతి ఏం కావాలి?
అడుగడుగునా
సీమ టపాకాయలు
మతాబాలు చీకటి
విరజిమ్ముతున్నాయి
వెలుగు ప్రసాదించు దీపావళి
మళ్లీ పాళీ మారిస్తే
అందరూ ఈనాడు సత్యభామలే
సంసార రథ చక్రాలు నడుపుతున్న
నవ నారీమణులే
ఉద్యోగాలు చేస్తున్న విదుషీమణులే
అంతా సత్యభామలే. అయితే-
ఇప్పుడు కృష్ణావతారం
సన్యసించింది
అందుకనే దీపావళి
పాళీ విరిగినట్లయింది
చైనాలో ధరలు పెరగలేదని
మనవాళ్లకు తెలియదా? అది
రష్యాలో ప్రతివారికీ ఉద్యోగం ఉన్నదని
మన నేతలు వినలేదా మరి
అమెరికా అభ్యుదయం
మన పాలకులు ఎరగని దా'సరి'
అయినా ఎందుకు వాటిని
పాటించరు- చాటించరు
బాబూ మీరే పార్టీ అయినా
కప్పు గంతులు- కుప్పి గంతులు
వేయకండి అవి టపాకాయలకే చెల్లు
పని చేయండి అంతా
సాదించండి అభ్యుదయం
ఆనాడే అందరికీ దీపావళి
దివ్య దీపావళి కోసం
దివ్వె దివ్వె వెలిగించండి

—ఎం. ఎస్. ఎం.

## ఒంటెద్దు

కదా? వచ్చీ రాగానే నామీద చిరాకు పడిపోయారు, లేటయి పోయిందంటూ

"అయితే ఇప్పుడు కారు ఇలాగే నడుపుతావా? " అనుమానంగా అడిగాడు పెళ్ళి కొడుకు

ఓ పని చేస్తానండి!

ఏమిటది?

"అదిగో ఆ కనిపిస్తున్న చెట్టు క్రిందే కారు ఆపేస్తానండి మీరా సీట్లో పడుకొండి. నే నీ సీట్లో పడుకుంటాను

"అమ్మ బాబోయ్! తేలు కుట్టినట్టు అరిచాడు పెళ్ళి కొడుకు భయం కాబోలునని. "నేనున్నాను మీకేం భయం లేదండి! అన్నాడు నూకరాజు

"భయం కాదయ్యా, బాబూ! ఉదయం నాలు గంటల్లోపుగా మా మావగారి ఇంటి గుమ్మం దాటకపోతే వర్జం వచ్చేస్తుందట! అనుకున్న టైముకి, అక్కడికి చేరక పోయామంటే ఇటు మా ఇంటికి రానివ్వరు, అటు మావగారింటికి చేరనివ్వరు తరువాత ఈ కార్లోనే ఓ నెల రోజులు కాపురం పెట్టాల్సి వస్తుంది "

" ఈ వర్జాన్ని మార్జాలం ఎత్తుకుపోనూ! ఇదెక్కడి" వర్జమండీ బాబూ నా ప్రాణం మీదికి" మనసులోనే విసుక్కున్నాడు నూకరాజు రెండు కళ్ళూ గట్టిగా నులుముకుని, కారు స్టార్టు చేసాడు కారు ముందుకు పోతుంది మెల్లగా! నూకరాజుకి నిద్ర వస్తోంది కళ్ళు మండిపోతున్నాయి మహా చిరాగ్గా ఉంది ఓ పావు గంట ప్రయాణం తరువాత! అల్లంత దూరంలో నాలుగు రోడ్ల జంక్షన్ కనిపించింది ఆ సెంటర్లో సిగిరెట్టు కంపెనీ వాళ్ళ దయవల్ల కట్టిన బీటు దిమ్మ, దాని మధ్య షెల్టరు కనిపించాయి ఆ దిమ్మమీద నిల్చుని సిగరెట్టు కాలుస్తూ, చుట్టూ చూస్తున్నాడు బీటు పోలీసు ఆ పోలీసుని చూడగానే నూకరాజుకి మెరుపులాంటి ఆలోచనొచ్చింది వెంటనే అములు పరిచేసాడు కారుని నాలుగు రోడ్ల జంక్షన్ దగ్గర్లోకి తీసుకొచ్చి, రాంగ్ రూట్లో నుండి పోనిచ్చాడు

తను డ్యూటీ మీద బీటు కొచ్చి అప్పుడే మూడు గంటలైనా ఒక్క కేసు కూడా దొరకనందుకు బాధ పడిపోతూ, వాహనాలు నడిపే డ్రైవర్లు ఓవర్ లోడులు లేకుండా కరక్టు రూట్లల్లో వడుపుతున్నందుకు చిరాకు పడిపోతూ – ఒక్క కేసైనా దొరక్క పోతుందాని దీక్షగా నాలుగు రోడ్లని చూస్తున్న పోలీసుకి, నూకరాజు రాంగ్ రూట్లో నుండి తీసుకు పోతున్న కారు కనిపించేసరికి, ఒంటి కాలుమీద తపస్సు చేస్తున్న వాడికి ఉర్వశి కనిపించినట్లు సంబర పడిపోయాడు వెంటనే పెద్ద కేక పెట్టి కారును ఆపమన్నాడు

ఆపమనగానే పూర్తిగా ఇంజనే ఆపేసాడు నూకరాజు, ఇదే అదననుకుని బీటు పోలీసు లాఠీ ఊపుకుంటూ దగ్గరి కొచ్చి, ఏరా, నీ ఇష్ట మొచ్చినట్లు తోలుతున్నావ్ బండిని! సర్వీసుకి కొత్తోడివేటి?' అని అడిగాడు, వెనుక సీట్లో దంపతుల్ని చూసి ఆశని కాస్తా నిరాశ చేసుకుంటూ

సర్వీసుకి పాతోడ్నె గాని కాస్త మర్యాదగా మాట్లాడండి ఒరేయ్, గిరేయ్ అంటే ఇక్కడ పడేవాడు లేడు పోలీసుని కాస్తా రెచ్చగొట్టే ధోరణిలో అన్నాడు నూకరాజు


పోలీసుకి చిర్రెత్తుకొచ్చింది

'అమ్మా! నీకు సెద్ద పొగరు బలిసినాదిరోయ్ నీకు మర్యాద కావాలంటన్నావంటే నువ్వు నిజంగా కొత్తోడివే! నిన్నొగ్గి కూడదు పదా టేషన్కి

స్టేషననే సరికి గుండెలు గుబేలు మన్నాయి కార్లో కూర్చుని ఉన్న దంపతు లిద్దరికీ! వెంటనే వాళ్ళు ఎవరి తాలూకానో చెప్పారు పోలీసుతో! పోలీసు ఈ ప్రాంతానికి కొత్తగా వచ్చినవాడు గనుక వాళ్ళు చెప్పిన పేరు వినలేదు

మీ తాలూకాలూ, జిల్లాలూ టేషన్లో సెప్పండి నాతో కాదు పదండి అంటూ కారుని అక్కడికి దగ్గర్లోనే ఉన్న పోలీస్ స్టేషన్కి తీసుకెళ్ళాడు కారుని బయట ఆపి, గబగబా లోపలి కెళ్ళాడు, నూకరాజు వెళ్ళగానే జేబులోనుండి ఇరవై రూపాయల నోటు తీసి, అక్కడే కుర్చీలో కూర్చుని టేబుల్పై కాళ్ళు పెట్టుకుని ఇంజన్ బీడి కాలుస్తున్న హెడ్డు గారి చేతిలో కుక్కేసాడు వాడి వెనుకనే వచ్చిన పోలీసు హెడ్డుతో ఏదో చెప్పబోయి నూకరాజు నోటు ఇవ్వడం చూసి, ఆశ్చర్యంగా అలవాటుగా చేయి చాపాడు మరో పది రూపాయలు తీసి, పోలీసు చేతిలో పెట్టాడు 'ఈ డబ్బులు ఎందుకూ?' అని అనకుండా జేబులో కుక్కేసుకున్నారిద్దరూ!

ఒక్కసారి తల తిప్పి బయటకు చూసి, అప్పుడు




చెప్పాడు నూకరాజు

'ఎందుకూ అని అడక్కుండా ఈ రాత్రికి నన్ను లాకప్పులో పెట్టేయండి ఉదయం వదిలేయండి అవతల ఉన్న మా అయ్యగారి అల్లు డొచ్చి అడిగినా నన్ను విడిచిపెట్టకండి! అనేసరికి హెడ్కుకీ, పోలీసుకి ఒకేసారి మతిపోయింది 'ఇదెక్కడి కేసురా బాబూ డబ్బు లిచ్చి లాకప్పులో ఉంటా నంటున్నాడు' అని అనుకున్నారు అనుకుని వాడి ముచ్చటైన కోరిక ప్రకారం లాకప్పులోకి తోసేసి, తలుపేసేసారు

ఇంతలో బయటనుండి పెళ్ళి కొడుకొచ్చాడు కటకటాల మధ్య నున్న నూకరాజుని చూసి ఆశ్చర్య-పోయాడు

"ఆ డ్రైవర్నెందుకు లాకప్పులో పెట్టారు? హెడ్కు నుద్దేశించి అడిగాడు

"లారీని రాంగు రూటులో నడిపినందుకు

ఆ మాటకి పోలీసు ఉలిక్కిపడి, హెడ్కు వైపు చూసాడు

'లారీ కాదండి కారు మెల్లగా అందించాడు అసలు వాహనం పేరు

"అదే! కారు కారుని "

'ఆ కారు ఎవరిదో తెలుసా? కోపంగా అన్నాడు పెళ్ళి కొడుకు

"ఎవరిదైతే మాకేమిటండి? నిర్లక్ష్యంగా అన్నాడు పోలీసు

"సరే, ఇప్పుడే మా మావయ్యకి ఫోన్ చేస్తాను "

హెడ్కు కలుగ జేసుకున్నాడు, ఎందుకైనా మంచి-దని

"తరువాత ఫోన్ చేద్దువుగాని ఇంతకూ ఆ 'కారెవరిది? "

చెప్పాడు పెళ్ళి కొడుకు అదిరిపోయాడు హెడ్కు గబుక్కున లేచి నిలుచున్నాడు ఆ కారుని పట్టి తీసుకొచ్చినందుకు పోలీసుని మొహం వాచేలా చీవాట్లు పెట్టాడు "ఛీ!" అన్నాడు ఛీ! ఛీ!" అన్నాడు అలాంటివే రక రకాలవి అన్నాడు అలవాటై పోయిన పోలీసు రెడియోలో వచ్చే 'మీరు కోరిన పాటలు' వింటున్నట్లు విన్నాడు

"మీరు వెళ్ళి కార్లో కూర్చోండి నేను వెంటనే డ్రైవర్ని పంపించేస్తాను" అన్నాడు, పెళ్ళి కొడుకుతో హెడ్కు పెళ్ళి కొడుకు అక్కడినుండి వెళ్ళిపోయాడు బయటకు

పోలీసు వెళ్ళి లాకప్ ఓపెన్ చేసి చూసేసరికి నూక-రాజు గుర్రు పెట్టి నిగ్ర ోతున్నాడు అప్పటికే గబగబా దగ్గరికి వెళ్ళి రెండు చేతులతో భజం పట్టు-కుని కుదిపి, ఓయ్ డ్రైవరూ! లెగవయ్య నిన్ను ఇడుదల చేసేసాము అన్నాడు

నూకరాజు లేచి బుర్ర గోక్కుంటూ 'ఇదెక్కడి ఘోరమండి బాబూ! ముప్పై రూపాయలు తీసుకుని, కనీసం మూడు నిముషాలైనా పడుకోనిచ్చారు కాదేటి? అన్నాడు

అతగాడి మాటలు వినకుండా చేయి పట్టుకుని బయటకు లాకొచ్చేసాడు పోలీసు వాడ్ని చూడగానే హెడ్కు కస్సు మన్నాడు

'నువ్వు పలానా తాలూకా అని చెప్పుకో-వటయ్యా! అతగాడి అల్లుడొచ్చి చెప్పక-పోయుంటే, మాకు తెల్లారేసరికి శంకరగిరి మాన్యాలు పట్టించి ఉండేవాడు మీ అయ్యగారు ఎల్లెల్లు! ' భజం పట్టుకుని ఒక్క తోపు తోసాడు, నూకరాజుని కాస్త ముందు కెళ్ళి, ఇటు తిరిగిన నూకరాజు చేయి చాపాడు,

"నా డబ్బులు నా కిచ్చేయండి! ' అన్నాడు

ఏం డబ్బులు? డబ్బంటే ఏమిటో, ఎలా ఉంటుందో తెలియని అమాయకుడిలా అడిగాడు హెడ్కు ఉలిక్కి పడ్డాడు నూకరాజు

"ఇందాక నేనిచ్చిన ముప్పై రూపాయలు

"సూడు డ్రైవరూ! గోడ కేసిన సున్నం మళ్లా బస్తాలో కెత్తుకోగల మంటావా? హేళనగా అన్నాడు పోలీసు

ఇక రాని డబ్బులకోసం పీక్కు తినే వాళ్ళతో, పీకు-లాడం ఎందు కనుకుని బయటకు చీకట్లోకి చూస్తూ ఒక్క అడుగు ముందుకు వేసాడు నూకరాజు

* * *

చల్లగా గాలి వీస్తోంది

కారు ముందుకు పరుగు తీస్తోంది

వెనుక సీట్లో కూర్చున్న దంపతు లిద్దరూ పూర్తిగా నిద్దట్లోకి జారుకున్నారు అతని బజం మీద ఆమె తల పెట్టుకు నిద్ర పోతూంది

కారు నడుపుతున్న నూకరాజుకి ఎప్పుడు కళ్ళు మూతలు పడ్డాయో తెలియలేదు

మూతలు పడ్డ నూకరాజు కళ్ళుగాని, నిద్రపోతున్న దంపతుల కళ్ళు గాని మరలా తెరుచుకోలేదు

కారు రోడ్డు దాటి లోయలో పడిపోవడం చూసిన వెనుక వొ స్తున్న లారీలో ాళ్ళు కారు గల వాళ్ళకు తెలియ జేసారు, నెంబరును బట్టి

ఉదయం అక్కడికి చేరిన అందరితో పాటూ, నూకరాజు పెళ్ళాం, పిల్లలూ ఉన్నారు నిర్జీవంగా పడిఉన్న నూకరాజుని పట్టుకుని కన్నీరు మున్నీరుగా ఏడుస్తుంది మా లక్ష్మి పిల్లలు, "నాన్నా! నాన్నా! అంటూ గోల పెట్టి ఏడుస్తున్నారు పిల్లల్ని దగ్గరగా తిసుకుని ఈ పిల్లత్తో నన్నెట్టా ఒంటిగా బతకమంటావు మావ? మమ్మల్ని కూడా నీతో తీసుకుపోనావు కాదేమి మావ అంటూ తల బాదు-కుని ఏడుస్తుంది

* * *

'ఒద్దూ! నువ్వేదొద్దు మా లక్ష్మి! నేను బ్రతికే ఉన్నాను అంటూ గట్టిగా అరుస్తూ చీకట్లోకి చూస్తూ ముందుకి అడుగు వేసిన నూకరాజు కాలుని వెనక్కి లాక్కుని ఇటు తిరిగాడు

వాడి అరుపులకి ఉలిక్కిపడ్డ హెడ్కు, ఒరి! నువ్వు ఇంకా ఇక్కడే ఉన్నావంట్రా? పోరా పో! మీ అయ్యగారి కూతురు మొగుడు మళ్లా మాకు మొగు-డ్నాగ తయారయిపోగల్డు "

నా నెల్లను! నిశ్చయంగా అన్నాడు ఈసారి నూక-రాజు ముఖం గంభీరంగా ఉంది హెడ్కు వాడి ముఖంలోకి ఆశ్చర్యంగా చూసాగు

ఎల్లవా? ఏం!"

నేను తప్పు చేసాను నన్ను లాకప్పులో పెట్టండి!'

'నువ్వు చేసింది చాలా చిన్న తప్పురా! " చిరాగ్గా అన్నాడు హెడ్కు

అయితే పెద్ద తప్పు చేస్తే లాకప్పులో పెడ-

# ధర్మపథం

-బులుసు వేంకటరమణయ్య



## తీర్థధ్వాంక్షాలు

మనం పుణ్యం సంపాదించాలనే కోరికతో పవిత్రాలయిన క్షేత్రాలకూ, తీర్థాలకూ వెళ్ళుతాము కొన్ని పుణ్యస్థలాలకు వెళ్ళితే, వాటి మీద ఆదరం కుంటుపడి ఉత్సాహం తగ్గిపోవడం కూడా ఉన్నది దీనికి కారణం అక్కడ కాచుకొని ఉన్న తీర్థ ధ్వాంక్ష్యాలు

ధ్వాంక్ష్యమంటే గుడ్లగూబ గుడ్లగూబ యెప్పుడూ, దేనిని చంపి తిందామా? అనే ఆలోచనతో కాచుకొని ఉంటుందట! అలాగే తీర్థ స్థలాల్లో కేవలం స్వార్థం చూచుకునే పురోహితులు లేదా వారి పక్షాన పని చేసే ఏజెంట్లు- కొందరు తీర్థయాత్రికులను కనుగొని, మంచి మాటలతో వారిని లొంగదీసుకొనుటకు సర్వ విధాలా ప్రయత్నిస్తారు తాము ఎటువంటి లోపమూ లేకుండా తీర్థ విధులనన్నింటినీ సక్రమంగా నెరవేరుస్తామని, వానికయ్యే ఖర్చును వందల సంఖ్యలో ఎక్కువ మొత్తాన్ని ఇవ్వవలసి ఉన్నట్లు చెప్తారు "ఇంత మొత్తమా? మా వంటి వారికి సాధ్యమౌతుందా? ఏదో చాలా తక్కువకు అన్నీ జరిగేటట్లు చూడవలె"నని ప్రార్థించగా "అయ్యో! ఇంత దూరం, పాపములు పోగొట్టుకోవాలనే సంకల్పంతో వచ్చి డబ్బుకు వెనుదీస్తే ప్రయోజనం ఏమిటి? ఇక్కడికి ఎందుకు వచ్చినట్లు? మిగిలిన ఖర్చులు తగ్గించుకోండి" అని హితాన్ని ఉపదేశిస్తారు తర్వాత బేరంలోకి దిగి చివరకు కొన్ని పదులకు సమ్మతించి, అక్కడ జరపవలసిన విధులు జరిపిస్తారు మొదటే మెత్తబడితే వారు మొదట చెప్పినట్లు వందలకొద్దీ సమర్పింపవలసి ఉంటుంది ఈ కారణం వల్ల పుణ్య స్థలాలకు వెళ్ళగోరినా, ఉత్సాహం తగ్గుతుంది అధిక వ్యయ భయం వెంటాడుతుంది

పుణ్య స్థలాలలో ఇట్టి తీర్థ ద్వాంక్ష్యాలు ఉన్నంత మాత్రాన యాత్రికులు నిరుత్సాహం పొందనక్కరలేదు ఆయా స్థలాలకు వెళ్ళి ఇట్టి వారి మాటలకు లొంగకుండా, నిదానించి అక్కడి పరిస్థితులను బాగుగా అర్థం చేసుకుని, యోగ్యులైన వారివల్ల తమ కార్యకలాపాలు నెరవేర్చుకోవడం మంచిది మంచి ఉన్నచోట చెడ్డకూడా ఎదురుపడడం స్వభావ సిద్ధం దాన్ని తప్పించుకొనవలసి ఉంటుంది అట్లే పవిత్ర స్థలాల్లో తీర్థ ధ్వాంక్ష్యాలవల్ల తప్పించుకోవలసి ఉంటుంది పవిత్ర స్థలాలు ఎప్పుడూ పవిత్రమైనవే! అక్కడ అపవిత్రత యేమైనా తోస్తే దానికి స్వార్థపరులే కారణం! □

తారా?

తప్పకుండా!"

అంతే! టేబుల్‌మీద ఉన్న లాఠీ కర్రను గబుక్కున అందుకుని నెత్తి మీద ఎర్ర టోపీ తీసి బట్ట బుర్ర గోక్కుంటున్న హెడ్డు తలమీద 'పడేల్' మని ఒకటంటించాడు

## ఒంటెద్దు

అమ్మ బాబోయ్!" అంటూ తల పట్టుకుని హెడ్డు క్రింద పడిపోయాడు అప్పటికే అవతలి గదిలో నుండి వస్తున్న పోలీసు ఇది చూసి పరుగున ముందుకు వచ్చి, నూకరాజు ఫిల్లు పట్టుకుని లాక్కెల్లి లాకప్పులో పడేసాడు



*

ఉదయం నూకరాజుని కోర్టుకి పంపించారు

కోర్టులో నూకరాజు పై ప్రశ్నల వర్షం కురిసింది

"హెడ్డుని కొట్టావా? "

"కొట్టాను!"

"ఎందుకు కొట్టావు? "

"నైట్ డ్యూటీ తను చేస్తూ నన్ను నిద్ర పోవద్దన్నాడు అందుకే కోపం వచ్చింది కొట్టాను "

కోర్టులో జనం గొల్లున నవ్వారు జడ్జిగారి చేతిలో బండ సుత్తి బల్లమీద తల బాదుకుంది 'ఊరుకోండిరా వెర్రి జనాల్లారా?' అన్నట్టు

"అయితే జైలు కెళ్తావా! ఫైను కడతావా?" మరో ప్రశ్న!

"ఫైను కడతాను! " చెయ్యని నేరానికి రాత్రి, చేసిన నేరానికి ఇప్పుడూ ఫైనుగా డబ్బు కట్టేసి కోర్టులో నుండి బయటికి వచ్చేసాడు నూకరాజు వచ్చేసి అనుకున్నాడు 'డబ్బు పోతే పోయిందిగాని, ముగ్గురి ప్రాణాలూ నిలిచాయి నా పెళ్ళాం పిల్లలకి శాశ్వతంగా దూరమయ్యి పోకుండా క్షేమంగా నిలిచాను" అని! □